TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 సంచిక : 13 | శుక్రవారం, జూన్ 26, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

### తుంగభద్ర నది మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి

## జీవనోపాధి కల్పిస్తోంది



**తుంగభద్ర:** బహుళార్థక సాధక ప్రాజెక్టు అయిన తుంగభద్ర పునరుజ్జీవం సంతరించుకుంది. కొత్తగా ఏర్పాటు చేసిన జలాశయం గేట్లను కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం హోస్పేటలో జరిగిన ఈ కార్యక్రమం సందడి వాతావరణంలో సాగింది. అంతకుముందు ముగ్గురు సీఎంలతో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ భేటీ అయ్యి మూడు రాష్ట్రాల నీటి సమస్యలపై చర్చించారు. మూడు రాష్ట్రాలకు మేలు చేసే తుంగభద్ర జలాశయం కొత్త గేట్లతో కళకళలాడుతోంది. కర్ణాటకలోని హోస్పేటలో నూతన గేట్ల ప్రారంభోత్సవం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. కేంద్రమంత్రితో పాటు మూడు రాష్ట్రాల సీఎంలు, నీటిపారుదల శాఖా మంత్రులు, అధికారులు తరలివచ్చారు. ప్రాజెక్టు 17వ గేటును కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, 8వ గేటును కర్ణాటక సీఎం డీకే శివకుమార్, 19వ గేటును ఏపీ సీఎం చంద్రబాబు, ప్రాజెక్టు 20వ గేటును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర : ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. "తుంగభద్ర మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ఆరు నెలల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. కేంద్ర జలవనరులశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర తాగు, సాగు నీరు ఇచ్చింది. ఈ నది లేకపోతే చాలా సమస్యలు వచ్చేవి. జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ఉంది. గంగ, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తుంది. సీఆర్ పాటిల్‌కు నదులు అనుసంధానం చేసిన అనుభవం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గోదావరి–కావేరిని కేంద్రం అనుసంధానం చేయాలి" అని చంద్రబాబు అన్నారు. తుంగా పానం – గంగా స్నానం ప్రసిద్ధ సామెత. తాగడానికి స్వచ్ఛంగా, తీయగా తుంగా నది ఉంటుంది. బహు పుణ్యానికి గంగా నది గొప్పది. తుంగభద్ర నది, మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ప్రాజెక్టులంటే ఆధునిక దేవాలయాలు వాటిని పరిరక్షించుకోవాలి. తాగునీరు ఇచ్చింది. తుంగభద్ర లేకపోతే చాలా ప్రమాదం వచ్చేది. జలవనరుల సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది."

### దేశంలో అమెజాన్ రూ. 4.53 లక్షల కోట్ల

## పెట్టుబడులు




**న్యూ ఢిల్లీ :** భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు సిద్ధమైంది అమెరికాకు చెందిన ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్. 2026 నుంచి 2030 మధ్య కాలంలో భారత్‌లో ఏకంగా 48 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు గురువారం ప్రకటించింది. అలాగే 2030 నాటికి దేశంలో ఏఐ (ూ×), క్లౌడ్ మౌలిక సదుపాయాలను విస్తరించడానికి అదనంగా 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. కాగా, భారత ప్రధాని నరేంద్ర మోదీతో అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ భేటీ అయ్యారు. అనంతరం ఈ పెట్టుబడి ప్రకటన వెలువడింది.

### రైతులెవరూ భయపడొద్దు అందరికీ

## యూరియా అందిస్తాం



**ఖమ్మం, జూన్ 25:** జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (గురువారం) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని చెప్పుకొచ్చారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రైతుభరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నారని. నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

### వారణాసి నుంచి తొలి 'హబ్ అండ్ స్పోక్' విమాన

## సేవలకు శ్రీకారం



**వారణాసి :** దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రారంభించిన 'హబ్ అండ్ స్పోక్' మోడల్ సేవలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ మోడల్ కింద తొలి విమాన సేవలను గురువారం ఉత్తర్‌ప్రదేశ్ లోని వారణాసి నుంచి ప్రారంభించారు. వచ్చే ఆరు వారాల్లో మరో ఆరు భారతీయ నగరాలకు విమాన సేవలను విస్తరించనున్నట్లు ప్రకటించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, 'హబ్ అండ్ స్పోక్' మోడల్ దేశంలోని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు మరింత చేరువ చేస్తుందని అన్నారు. ఈ విధానం వల్ల ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, చిన్న నగరాలకు కూడా ప్రపంచ స్థాయి అనుసంధానం లభిస్తుందని పేర్కొన్నారు.' విమానాశ్రయాలపై ఒత్తిడి తగ్గుతుంది'ఈ మోడల్ వల్ల ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ప్రధాని మోదీ చెప్పారు. విమానాల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, ప్రధాన విమానాశ్రయాలపై ఉన్న రద్దీ కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యంగా, దేశంలోని మరిన్ని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు దగ్గర చేస్తుందని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కొత్త మోడల్ కింద తొలి సేవలు ప్రారంభమైన వారణాసికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవన నగరాల్లో ఒకటైన వారణాసి భారతీయ నాగరికతకు ప్రతీక అని పేర్కొన్నారు. అభివృద్ధి, వారసత్వం రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగాలన్న తమ దృక్పథానికి వారణాసి ప్రతిబింబమని చెప్పారు. మెరుగైన విమాన అనుసంధానం ద్వారా ఈ నగరం ప్రపంచంతో మరింత బలమైన సంబంధాలను ఏర్పరుచుకుంటూనే తన ప్రత్యేకతను కాపాడుకుంటుందని పేర్కొన్నారు.

### తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ

## చరిత్రలో నిలిచిపోతుంది

- రాజోలిబండకు కేటాయించిన 15 టీఎంసీల్లో మేం నాలుగైదు టీఎంసీలే వాడుకుంటున్నాం
- తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభం
- ప్రారంభించిన మూడు రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రి
- హోస్పేటలో తుంగభద్ర గేట్లు ప్రారంభించిన కర్ణాటక, తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు



**తుంగభద్ర:** తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచి పోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోందని చెప్పారు. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలను తుంగభద్ర తీరుస్తుందన్న ఆయన తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత అని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోతే అవి నేరుగా వల్ల సముద్రంలో కలుస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాల సమస్యకు పరిష్కారం చూపాలనే ముగ్గురు సీఎంలు ఇక్కడ కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం చర్చలు కొలిక్కి వచ్చాయని, కేంద్రమంత్రి సీఆర్‌పాటిల్ పరిష్కారం చూపుతారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజోలి బండ డైవర్షన్ స్కీం ద్వారా రావాల్సిన 15.9 టీఎంసీల్లో ఐదారు టీఎంసీలే వస్తున్నాయన్న ఆయన దాదాపు పది టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేస్తాం : తుంగభద్రలో మట్టి పేరుకుపోవడం, నీటి తరలింపు వంటి సమస్యలకు పరిష్కారం చూపాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సూచనతో సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రోజును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబోతున్నారని, తుంగభద్ర ఒడ్డున చర్చలు చరిత్రలో గొప్ప నిర్ణయంగా మారబోతున్నాయని అన్నారు.

### హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్

## ఎగిరెగిరిపడుతున్నారు



**హైదరాబాద్, జూన్ 25 :** రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులు రూ.2.80లక్షల కోట్లు మాత్రమేనని చెప్పుకొచ్చారు. (గురు వారం) హైదరాబాద్ వేదికగా మీడి యాతో కేటీఆర్ మాట్లాడారు. అప్పు చేసి కేసీఆర్ ఎంతో అభివృద్ధి, సంక్షేమం చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ ఆగమైందని ఆరోపించారు. ఒకప్పుడు రూ.కోట్లు పలికిన భూముల ధరలు ఎందుకు పడిపో యాయని ప్రశ్నించారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారని సెటైర్లు వేశారు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన రేవంత్‌ను ఏమనాలి? అని ప్రశ్నించారు. రైతులకు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి 72పైసలు తీసుకురాలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## అక్కసుతోనే అడ్డగోలు మాటలు

- కేటీఆర్, హరీశ్‌పై మహేష్ ఆగ్రహం



**హైదరాబాద్, జూన్ 25:** తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

### మన వాళ్ల హక్కులను కాపాడటంలో

## వెనక్కు తగ్గేదేలే.



**హైదరాబాద్, జూన్ 25 :** జులై 2వ తేదీన జరిగే భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ స్థానికత విషయంలో మళ్లీ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. (గురువారం) హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ఎంఎస్‌మక్తాలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలి..ఒకటి నుంచి ఏడోతరగతి వరకు ఎక్కడ చదివినా తెలంగాణలో స్థానికులు అని కోర్టు చెబుతోందని కవిత అన్నారు. తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలని.. మన వాళ్ల హక్కులు కాపాడటంలో వెనక్కు తగ్గేదేలేదని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు భూములు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. అనేకమంది ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఉద్యమకారులు, నిరుద్యోగ సంఘాలతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోబోతున్నామని అన్నారు. ఈ భూములను పేదవాళ్లకు పంచబోతున్నామని వెల్లడించారు. ఉద్యమకారులకు భూమి ఇవ్వకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో పోటీ చేస్తామని కవిత చెప్పుకొచ్చారు. నీటి హక్కును కోల్పోతాం..తుంగభద్రలో మన నీటి వాటాకు తూట్లు పొడిచే పనికి సీఎం రేవంత్‌రెడ్డి మద్దతిచ్చారని కవిత ఆరోపించారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం

- జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్
- "క్రీడలకు అవును.. మాదకద్రవ్యాలకు కాదు"
- అనే సందేశంతో యువతకు అవగాహన

**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల :** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 42 జట్లు పాల్గొన్నాయి. వీటిలో 10 బాలికల జట్లు, 16 బాలుర జట్లు, 16 పౌరుల జట్లు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పాటు జీడిమెట్ల పరిధిలోని పౌరులు కలిపి సుమారు 260 మంది క్రీడాకారులు పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు విశేష సహకారం అందించారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. యువత తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు క్రీడలను అలవాటు చేసుకోవాలని, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కుత్బుల్లాపూర్ ఏసీపీ బాలగంగి రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. యువత క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.





జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "క్రీడలకు అవును.. మాదకద్రవ్యాలకు కాదు" అనే సందేశాన్ని సమాజంలో విస్తృతంగా చాటిచెప్పేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, పాఠశాలలు, స్థానిక పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం క్రీడాకారులందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు సవరణ

- కార్యక్రమాన్ని పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపు





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్‌నగర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్థానిక మున్సిపల్ ఉప కమిషనర్ వెంకటరమణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహణ తీరును సమీక్షించిన హన్మంత్ రెడ్డి, ఓటరు నమోదు ప్రక్రియను బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండే విధంగా అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.

ప్రజలు బీఎల్‌ఓలు అందించే ఎన్యుమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి సమర్పించాలని కోరిన ఆయన, 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న హన్మంత్ రెడ్డి, ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ

- మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్

**ఆదాబ్ సైబరాబాద్, పరిగి:** తెలంగాణ ప్రభుత్వం జూన్ 22 నుంచి 26 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాల్లో భాగంగా పరిగి సబ్‌జైలులో గురువారం "నషా ముక్త్ భారత్ అభియాన్" వాల్ పోస్టర్‌ను జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముకలాంటివారని, అలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను అంధకారంలోకి నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వ్యసనం వల్ల మానసిక స్థితిలో మార్పులు, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, నిద్రలేమి, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, ఇతర అవయవాలకు నష్టం కలగడంతో పాటు రోగనిరోధక శక్తి బలహీనపడుతుందని, పలు ఆరోగ్య



సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆర్థికంగా కూడా వ్యక్తులు తీవ్ర నష్టపోయి, కుటుంబాలపై భారంగా మారే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, ఆ సంకల్ప సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడటం సాధ్యమేనని, సరైన చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా అనేక మంది తమ



జీవితాలను తిరిగి గాడిలో పెట్టుకున్నారని తెలిపారు. ఇందుకోసం డి-అడిక్షన్ కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. తెలంగాణ జైళ్ల శాఖ రాష్ట్రంలోని కేంద్ర కారాగారాల్లో 'నివృత్తి' డి-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యసన బాధితులను మాదకద్రవ్యాల రహిత జీవితానికి మార్గనిర్దేశం చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాది గౌస్ పాషా, పరిగి ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ శోభన, జైలు సిబ్బంది హరికృష్ణ, ఫయాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడిని కలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

– ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నియోజకవర్గ సమస్యలపై చర్చ




**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ గారిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల జస్వంత్ రావు (దేశల్), మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, విద్యా రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వ్యవస్థ రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని జస్వంత్ రావు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఈ విధానం కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యుడు, కఓూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ యాదవ్ గారిని ఆయన స్వగృహంలో కలిసి నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,
దేశల్ మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ కూరగాయల మార్కెట్ కొనసాగింపుపై కొలన్ హన్మంత్ రెడ్డికి వినతి

- ప్రజల భద్రత, వ్యాపారుల ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే మార్కెట్ కొనసాగించాలని విజ్ఞప్తి

**ఆదాబ్ సైబరాబాద్, బాచుపల్లి :** ప్రగతి నగర్ కూరగాయల మార్కెట్ నిర్వహణకు సంబంధించి మార్కెట్ యాజమాన్యం, స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ నిర్వహిస్తున్న ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు పెద్దగా లేవని తెలిపారు. అయితే మార్కెట్‌ను ప్రగతి స్కూల్ మెయిన్ రోడ్ వద్ద




నిర్వహిస్తే ట్రాఫిక్ రద్దీ పెరగడంతో పాటు ప్రమాదాల అవకాశాలు కూడా అధికంగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజల భద్రత, వ్యాపారుల సౌకర్యాలు మరియు వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం కొనసాగుతున్న ప్రదేశంలోనే కూరగాయల మార్కెట్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కొలన్ హన్మంత్ రెడ్డిని కోరారు. వారి వినతిని స్వీకరించిన కొలన్ హన్మంత్ రెడ్డి, స్థానిక ప్రజలు, వ్యాపారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో షరీఫ్ భాయ్, ప్రశాంత్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, భాస్కర్, మాణిక్యం, చిన్న ఆంజప్ప, బురాన్, లాల్ మొహమ్మద్, జహంగీర్, లక్ష్మి, నాగలక్ష్మి, కుమారి, రాము, మహాలక్ష్మి, మేరీకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం సర్కిల్ పోచమ్మ బస్తిలో నిర్వహించిన నల్ల పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో కుత్బుల ్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, నల్ల పోచమ్మ తల్లి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్, సంధ్య, మహేందర్ రెడ్డి, పూలమ్మ, సుగ్రీవుడు, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.


# రూ.107 కోట్లతో నాలుగు చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం

- పూజలు చేసి పనులు ప్రారంభించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** నగరంలో వరదల నియంత్రణతో పాటు భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మరో నాలుగు చెరువుల అభివృద్ధి పనులకు హైడ్రా గురువారం శ్రీకారం చుట్టింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ఇబ్రహీంబాగ్‌లోని ఇబ్రహీం పెద్ద చెరువు, గండిపేట మండలం పుప్పాలగూడలోని భగీరథమ్మ చెరువు, కూకట్‌పల్లి మండలం మూసాపేటలోని కాముని చెరువు, మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కాప్రాలోని కాప్రా చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ నాలుగు చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం మొత్తం రూ. 107 కోట్లు వెచ్చిస్తోంది.

ఈ సందర్భంగా ఇబ్రహీం పెద్ద చెరువు, కాముని చెరువు వద్ద భూమిపూజ నిర్వహించిన కమిషనర్‌కు స్థానికులు స్వాగతం పలికారు. చెరువుల అభివృద్ధితో మురుగు సమస్యలు, దోమల బెడద తగ్గడమే కాకుండా పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా మారనున్నాయని వారు అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కాముని చెరువు 48 ఎకరాలు, ఇబ్రహీం పెద్ద చెరువు 97 ఎకరాలు, భగీరథమ్మ చెరువు 54 ఎకరాలు, కాప్రా చెరువు 112 ఎకరాల విస్తీర్ణంలో పునరుద్ధరించబడుతున్నాయి. వరదల నియంత్రణ, భూగర్భ జలాల పెంపుదలే లక్ష్యంచెరువుల్లో





పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి దుర్గంధ సమస్యను నివారించాలని, వరద నీరు సాఫీగా చేరేందుకు ఇన్‌లెట్లు, బయటకు వెళ్లేందుకు ఔట్‌లెట్లు అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ కాంట్రాక్టర్లకు సూచించారు. చెరువుల అభివృద్ధి ద్వారా వరదల నియంత్రణతో పాటు భూగర్భ జలాల పెంపుదల సాధ్యమవుతుందని తెలిపారు. మొదటి విడతలో అభివృద్ధి చేసిన ఆరు చెరువుల మాదిరిగానే రెండో విడతలో చేపట్టిన 14 చెరువులను కూడా నాణ్యతతో అభివృద్ధి చేయాలని ఆయన ఆదేశించారు.

**– పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దనున్న చెరువులు**

చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, పాత్‌వేలు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు ఏర్పాటు చేసి అన్ని వయసుల వారికి అనుకూలమైన విహార కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నట్లు కమిషనర్ తెలిపారు. పెద్ద చెరువుల వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

చెరువుల అభివృద్ధిలో స్థానిక ప్రజలు కీలక పాత్ర పోషించాలని, పనులు నాణ్యతతో జరిగేలా సహకరించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పిలుపునిచ్చారు.



TGTEL/26/A4985

# ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి

**- చెన్నారావుపేట మండలంలో విషాదం....**



**చెన్నారావుపేట, జూన్ 25** మండలంలోని శంకరం తండాలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భూక్య రాజు (24సం) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకరం తండాకు చెందిన భూక్యా మోహన్ కుమారుడు భూక్య రాజు, వృత్తి వ్యవసాయం బుధవారం రాత్రి 8:00 గంటల ప్రాంతంలో ఇంటి అవసరాల నిమిత్తం లింగగిరి ఊర చెరువు నుండి తన ట్రాక్టర్ (నెంబర్: యా 24 రా 1159)పై మొరం లోడ్ చేసుకుని తండాకు బయలుదేరాడు.ట్రాక్టర్ శంకరం తండా స్మశాన వాటిక సమీపానికి రాగానే అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రాజుకు తీవ్రమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికుడు ధరావత్ రవి వెంటనే మృతుడి తండ్రి మోహన్‌కు సమాచారం అందించాడు. గాయపడిన రాజును చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు రాజు అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ మార్చురీ గదికి తరలించారు.బాధితుడి దరఖాస్తు మేరకు చెన్నారావుపేట ఎస్ఐ జి.రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటం వల్లే తన కుమారుడు చనిపోయాడని, అతని మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదు తండ్రి దరఖాస్తులు పేర్కొన్నారు.యువకుడి మృతితో శంకరం తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# వనస్థలిపురం లో మహిళ మిస్సింగ్



**ఎల్బీనగర్ 25 జూన్ :** భర్తతో గొడవ పడిన మహిళ ఇంటి నుంచివెళ్లిపోయిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది విజ్జరం ఉమాదేవి భర్త వయస్సు 38 వైఆర్ఎస్ 2026 జూన్ 24 భర్త లేట్ గా ఇంటికి వచ్చాడు అని గొడవ పడి ఇంటి నుండి వెళ్ళి పోయింది.అట్టి మహిళ గురించి వెతికిన ఆచూకీ లభించక పోవటం వలన వనస్థలిపురం స్టేషన్ లో కేసు నమోదు అయ్యి కేసు దర్యాప్తులో ఉన్నది.

# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**వర్ధన్నపేట: 25 జూన్** వర్ధన్నపేట నియోజకవర్గంలోని రాయపర్తి మండలం గట్టికళ్ళు గ్రామానికి చెందిన చిర్ర యాక సాయిలు గౌడ్ ప్రమాదవషాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడటం జరిగింది. ఇది గమనించిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హన్మకొండకు ఓ ప్రవేట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.ఈ ప్రమాదంలో యాక సాయిలు గౌడ్ కు ఛాతితో పాటు కుడి ప్రక్క ఎముకలు విరిగినట్లు హాస్పిటల్ వైద్యులు తెలిపారు. హాస్పిటల్ చికిత్స పొందుతున్న యాక సాయిలు గౌడ్ ను గురువారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వొర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, నాయకులు ముంజాల రమేష్ గౌడ్, బూడిద శ్రీనివాస్ గౌడ్ లు పరామర్శించడం జరిగింది. నిరుపేద గీత కార్మికుడైన యక సాయిలు గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# చిన్నారి జిష్ణవి...చిరంజీవ! సుఖీభవ! దీర్ఘాయుష్మాన్ భవ

**-ఇటీవల టెక్కలి ధర్మారావు మనవరాలు జిష్ణవి బాలసారె సందర్భంగా ఆశీర్వాదాలను అందించిన ఉమ్మడి విజయనగరం జెడ్పీటీసి చైర్మన్ చిన్న శ్రీను**



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 25,**ఇటివల సాలూరు లో యల్. ఐ. సి.ఎంప్లాయిస్‌యూనియన్ పార్వ తిపురం బేస్ యూనిట్ జనరల్ సెక్రటరీ టెక్కలి ధర్మారావు మనవరాలు జిష్ణవి బాలసా రెవేడుక ఘనంగా జరిగింది. సందర్భంగా, గురువారం సాలూరులో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ తనయుడు పువ్వుల పైడితల్లి భారత్ శ్రీనివాస్ వివాహ కార్యక్రమం లో పాల్గొనెందుకు విచ్చేశారు.ఉమ్మడి విజయనగరంజిల్లా పరిషత్ చైర్మన్ భీమిలి నియోజకవర్గసమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) ధర్మారావు స్వగృహానికి వెళ్లి చి.జిష్ణవి ని ఆశీర్వదించారు. వీరితో పాటుగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మండల జెడ్.పి.టి.సి మావుడి శ్రీనివాస నాయుడు,పలువురు, ప్రజాప్రతినిధులు,పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.

# వీసా పొడిగింపు పేరుతో రూ.9.60 లక్షల మోసం.. ఇద్దరు అరెస్ట్

**- సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక పాత్ర**



**ఆదాబ్ సైబరాబాద్, సైబరాబాద్ :** వీసా ఎక్స్‌టెన్షన్ చేస్తామని నమ్మబలికి ఓ మహిళ నుంచి రూ.9.60 లక్షలు మోసం చేసిన ఇద్దరు నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి మోసపూరితంగా వసూలు చేసిన మొత్తం రూ.9,60,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గుంటూరు జిల్లాకు చెందిన అర్జున్ రెడ్డి (38) ప్రధాన నిందితుడిగా వ్యవహరిస్తూ బాధితురాలి కుమార్తెకు దీర్ఘకాలిక వీసా పొడిగింపు ఇప్పిస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో విడతల వారీగా భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నాడు. అనంతరం నకిలీ అప్‌డేట్లు పంపిస్తూ మరింత డబ్బు డిమాండ్ చేసి, చివరకు బాధితురాలితో సంబంధాలు తెంచుకున్నాడు.ఈ మోసంలో పాల్నాడు జిల్లాకు చెందిన అంజయ్య రెడ్డి (45) సహకరించినట్లు విచారణలో వెల్లడైంది. అతను తన బ్యాంకు ఖాతాను లావాదేవీల కోసం అందించినట్లు పోలీసులు గుర్తించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. మోసపోయిన మొత్తం రూ.9.60 లక్షలను స్వాధీనం చేసుకుని బాధితురాలికి అందజేసే ప్రక్రియ చేపట్టారు. ఈ కేసును ఛేదించిన దర్యాప్తు బృందాన్ని సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ అభినందించారు. ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ నేతృత్వంలోని బృందం వేగంగా స్పందించి కేసును పరిష్కరించిందని ప్రశంసించారు. అలాగే కేసు దర్యాప్తును సమర్థవంతంగా పర్యవేక్షించిన ఏసీపీ రవీందర్ రెడ్డి సేవలను కూడా ఆయన కొనియాడారు.

# రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్

- **కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ స్థలాన్ని రక్షించిన రెవెన్యూ అధికారులు**
- **అభినందనలు తెలియజేసిన నల్ల జయశంకర్ గౌడ్**





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** పెదబషీర్‌బాద్ గ్రామం సర్వే నెం.23లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు రెవెన్యూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయడంపై సామాజిక కార్యకర్త నల్ల జయశంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు రూ.100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. గత 15 నెలలుగా ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, ఆక్రమణల నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతూ వివిధ స్థాయిల్లో అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.మార్చి 2026లో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ హైడ్రాకు లేఖ రాయడంతో పాటు, ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణ ప్రయత్నాలపై అదనపు కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ ఎంఆర్వో రాజేష్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, గత 15 నెలలుగా పలుమార్లు ఎంఆర్వో, కలెక్టర్ కార్యాలయాలకు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టడం సంతోషకరమన్నారు.స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు, మిగిలిన స్థలాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో బలరాం, ఎల్లస్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా, నకిలీ పత్రాలు, బెదిరింపుల కేసుల్లో నిందితుడు అరెస్ట్

- **చాదర్‌ఘాట్ పోలీసుల కీలక చర్య..**
- **బెంగళూరులో పట్టుబడిన మొహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూకబ్జా, నకిలీ పత్రాల సృష్టి, బెదిరింపులు మరియు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్న పాత నిందితుడు మొహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ (61) ను పోలీసులు అరెస్ట్ చేశారు. మలక్‌పేట్ డివిజన్ పరిధిలో నమోదైన కేసులో ప్రత్యేక పోలీసు బృందం అతడిని జూన్ 22, 2026న బెంగళూరులోని గంగానగర్ ప్రాంతంలో అదుపులోకి తీసుకుంది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితుడు నకిలీ హిబానామా పత్రాలు, ఫేక్ స్టాంప్ పేపర్లను ఉపయోగించి వివిధ ఆస్తులపై తప్పుడు యాజమాన్య హక్కులు ఉన్నట్లు చూపిస్తూ భూకబ్జాలకు పాల్పడ్డాడు. అంతేకాకుండా ఆస్తి యజమానులపై తప్పుడు క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించి భయాందోళనలు సృష్టించినట్లు విచారణలో తేలింది.ఈ కేసులో ప్రధాన నిందితుడు తన సహచరుడితో కలిసి ఫిర్యాదుదారుని నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటివరకు పలువురు అమాయక ఆస్తి యజమానుల నుంచి సుమారు రూ.40 లక్షల వరకు అక్రమంగా వసూలు చేసినట్లు సమాచారం లభించినట్లు తెలిపారు.ఈ వ్యవహారంపై చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 175/2026 కింద కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 308(3), 61(2), 338, 340(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.నిందితుడిని జూన్ 23న హైదరాబాద్‌లోని అదనపు ప్రధాన న్యాయ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా, తదుపరి దర్యాప్తు కోసం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ కోరినట్లు పోలీసులు తెలిపారు.మొహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్‌పై గతంలో కూడా మోసం, నకిలీ పత్రాల సృష్టి, కుట్ర, భూకబ్జా తదితర నేరాలకు సంబంధించిన పలు కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. మాదన్నపేట, సీసీఎస్ డీడీ, చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్లలో అతనిపై అనేక కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కేసును ఛేదించిన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని మలక్‌పేట్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఎస్ఐ ఎం. సురేష్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ కె.బి. మురారి, ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, అదనపు డీసీపీ కె.ఎం. మజీద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసించారు.ప్రజలు భూకబ్జాలు, నకిలీ పత్రాలు, మోసపూరిత వ్యవహారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలపై వెం టనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం: ఎస్ఐ జి.రాజేష్ రెడ్డి

**-విద్యార్థులతో కలిసి చెన్నారావుపేట పోలీసుల భారీ ర్యాలీ...**

**-సిద్ధార్థ్ పాఠశాల విద్యార్థులతో అవగాహన సదస్సు...**



**చెన్నారావుపేట, జూన్ 26** మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు.స్థానిక సిద్ధార్థ్ పాఠశాల విద్యార్థులతో కలిసి చెన్నారా వుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చడంతో పాటు, సమాజంలో మార్పు తీసుకురావడానికి యు వత భాగస్వామ్యం ఎంతైనా అవసరమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధార్థ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. “డ్రగ్స్ వద్దు--జీవితమే ముద్దు”, “మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం--భవిష్యత్తును కాపా డు కుందాం” అనే నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ సాగారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో విద్యార్థులందరూ కలిసి పెద్ద ఎత్తున ‘మానవహారం’గా ఏర్పడి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్ఐ జి. రాజేష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ: ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల రవాణా, వినియోగం యువత పాలిట శాపంగా మారుతోంది. సరదాగా మొదలయ్యే అలవాటు, ఆ తర్వాత వ్యసనంగా మారి బంగారు భవిష్యత్తును, కుటుంబాలను చీకట్లోకి నెట్టేస్తుంది. విద్యార్థి దశ నుంచే వీటికి దూరంగా ఉండాలి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్లకు ఎవరైనా లోనైతే వారి జీవితాలు కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుంది.” అని ఆయన హెచ్చరించారు.విద్యార్థులు కేవలం చదువుపైనే కాకుండా సమాజంలో జరుగుతున్న మార్పులపై కూడా అవగాహన కలిగి ఉండాలని, తమ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# సాలూరు లో “2 ఏళ్ల పాలన,”ఎస్. ఐ.ఆర్”పై నియోజకవర్గ కూటమి సమావేశం

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 25**

మంత్రి క్యాంపు కార్యాలయంలో సమావేశానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధ్యక్షత వహించారు.టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపుగిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు గత రెండేళ్లలో ఎంతో పురోగతి సాధించాయని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.

ఎస్. ఐ.ఆర్ కార్యక్రమంపై నాయకులకు దిశానిర్దేశం

ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచన చేశారు.అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వ్యాఖ్యప్రజలకు మరింత చేరువ కావాలని పార్టీ శ్రేణులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీకు, సీఎం చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.



# మరోసారి మెట్రో ఫేజ్-1 విలువల లెక్కింపు ఈసారి పూర్తిగా కేంద్రం పర్యవేక్షణలో

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోపై కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగిన చర్చల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంతులు అశ్వీని వైష్ణవ్, ఖట్టర్‌లు ఓ నిర్ణయానికి వచ్చారు. మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్ విలువ నిర్ధారణను మరోసారి చేపట్టనున్నారు. ఈసారి పూర్తిగా కేంద్రం పర్యవేక్షణలోనే జరగనుంది. దీనికోసం ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించారు. వీరు మొదటిదశ ప్రాజెక్ట్ మదింపుతో సహా రెండోదశ విస్తరణ, ఇతర అంశాలపై తిరిగి సమగ్ర అధ్యయనం చేయనున్నారు. అయితే మదింపుకు సంబంధించి ఇంకా కేంద్రం నుంచి ఆదేశాలు వెలువడలేదు. వచ్చిన వెంటనే ఎస్‌బీఐ రంగంలోకి దిగనుంది. మదింపు ప్రక్రియ వచ్చేవారం నుంచి ప్రారంభిస్తారని సమాచారం.మదింపు ప్రక్రియపై సర్వత్రా ఆసక్తి : గతంలో మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించిన తర్వాత ప్రాజెక్ట్ విలువను లెక్కించారు. టెండర్? ప్రక్రియ ద్వారా ఐడీబీఐ క్యాపిటల్?కు మదింపు ప్రక్రియను అప్పగించారు. ఆ ఏజెన్సీ ఆర్థిక, న్యాయపరమైన అంశాలు లెక్కించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. నివేదికలోని వివరాల ఆధారంగా ఎస్‌బీఐ క్యాప్స్ తిగి



నిర్ధారణ చేస్తారా? లేక పూర్తిగా మొదటి నుంచి మదింపు చేపడతారా అనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తికరంగా మారింది.మొదటదశ ప్రాజెక్ట్ వివరాలు ఇవే! : మెట్రో ఆధ్వర్యంలో ఉన్న భూములు, మాల్స్, ప్రాజెక్ట్‌ను లెక్కించింది. నివేదిక ప్రకారం చూసుకుంటే రూ. 19,136 కోట్లు రెడీ టూ యూజ్? కింద ఉన్నాయి. అలాగే రూ. 22,102 కోట్లు ఫ్రీహోల్డ్ కింద ఉన్నాయని అంచనా వేశారు. సాంకేతిక అంశాల మదింపును దిల్లీ మెట్రో రైలు సంస్థ (డీఎంఆర్‌సీ)కు అనుబంధంగా ఉన్న దిల్లీ మెట్రో ఇంటర్నేషనల్ లిమిటెడ్(డీఎంఐఎల్) చేపట్టింది. దానికి సంబంధించిన నివేదికను సమర్పించారు. ఈ రెండు సంస్థలు ఇచ్చిన నివేదిక ఆధారంగా రూ. 15వేల కోట్లకు మెట్రోను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్కారు ఏప్రిల్ 29న ఎల్‌అండ్‌టీతో వాటా కొనుగోలు ఒప్పందం చేసుకుంది.మరోసారి లెక్కించిన మార్పులు ఉండవు! : ప్రస్తుతం మెట్రో లెక్కల కోసం కేంద్రం నిర్వహించిన ఎస్‌బీఐ క్యాప్స్ గతంలో రాష్ట్ర ప్రభుత్వం పిలిచిన టెండర్లలోనూ పాల్గొంది. కానీ అధిక ధర పలకటంతో అది ఎంపిక కాలేదు. అయినా గతంలో నిజాం షుగర్స్ టేకోవర్‌లో ఈ ఏజెన్సీ పాలుపంచుకుంది. అయితే మరోసారి మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్‌ను లెక్కించిన పెద్దగా మార్పులు ఉండవని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో ఐడీబీఐ క్యాపిటల్ కూడా పకడ్బందీగా మదింపు చేసిందన్నారు. ఆ నివేదికను ఎల్‌అండ్‌టీ కూడా క్రాస్‌చెక్ చేసుకుందని అధికారులు తెలిపారు. మెట్రోరైలుకు వేర్వేరు ప్రాంతాల్లో భూములు ఉన్నాయి. వాటి విలువలోనివేదికను ఎల్‌అండ్‌టీ కూడా క్రాస్‌చెక్ స్వల్ప హెచ్చుతగ్గులు తప్ప ప్రాజెక్ట్ విలువలో పెద్దగా తేడాలు ఉండవని అంటున్నారు.సీఎస్‌తో ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు భేటి : ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. దీంట్లో మెట్రోరైలు ఎండీ, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించి తాజాగా జరిగిన పరిణామాలను తెలిపారు. అలాగే దిల్లీలో జరిగిన చర్చల గురించి ఎల్‌అండ్‌టీ మెట్రోరైలు (హైదరాబాద్) ప్రతినిధులకు వివరించారు.

# హైదరాబాద్‌లో ఏటీఎం క్యాష్ దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్, జూన్ 25 : ఐఎస్ సదన్ పోలీసుస్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన ఏటీఎం నగదు దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఏటీఎం వ్యాన్ డ్రైవర్ శ్రీనివాస్‌తో పాటు మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 23వ తేదీన రెయిన్‌బజార్ - సంతోశ్‌నగర్ ప్రాంతంలోని ఓ ఏటీఎంలో నగదు నింపేందుకు ఏటీఎం సిబ్బంది వెళ్లారు. నగదు ట్రంక్ బాక్స్‌ను తీసుకుని సిబ్బంది ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించిన సమయంలో వ్యాన్‌ను బయట నిలిపి ఉంచారు. ఇదే అవకాశంగా భావించిన ఇద్దరు దుండగులు బైకుపై అక్కడికి చేరుకుని వ్యాన్‌లోని రూ.17 లక్షల నగదు ట్రంక్ పెట్టెను ఎత్తుకెళ్లారు. ఈ ఘటన అనంతరం కాసేపటికే ఏటీఎం వ్యాన్ డ్రైవర్ శ్రీనివాస్ కూడా కనిపించకుండా పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. దర్యాప్తులో డ్రైవర్ పాత్ర ఉన్నట్లు గుర్తించిన పోలీసులు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన ఆధారాల మేరకు మరో నిందితుడిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.




ఈ దోపిడీకి ముందస్తు ప్రణాళికతోనే డ్రైవర్ సహకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి కీలక సమాచారం సేకరిస్తున్నారు. వారు దోచుకెళ్లిన నగదును స్వాధీనం చేసుకునే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు.ఇప్పటికే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. అతడిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పోలీసులు అన్నారు. ఈ ఘటన నగరంలో ఏటీఎం నగదు రవాణా భద్రతపై మరోసారి చర్చకు దారితీసింది. నగదు తరలింపు సమయంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఎస్ఐఆర్ ను సీరియస్‌గా తీసుకోవాలి


హైదరాబాద్, జూన్ 25: పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్ఏలను నియమించామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్‌లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు.కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే ప్రక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి



అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్‌మ్యాప్ ఓటర్ లిస్ట్‌ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు. ప్రక్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా ప్రక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్‌వోలు బూత్‌ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్‌వైజర్‌ను పెడుతున్నామన్నారు. బీఎల్‌వోల తో నాయకులు నిరంతరం టచ్‌లో ఉండి.. ఎస్ఐఆర్ జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

# ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట

హైదరాబాద్, జూన్ 25: తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి కళాశాలలను ఫీజులు వసూలు చేయవద్దంటే వారు ఎలా నడుపుతారని కోర్టు ప్రశ్నించింది. అలానే ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని అడిగింది. బడ్జెట్ సెషన్ కూడా అయిపోయినట్టు ఉందని, ఇంకా బకాయిలు ఎందుకు రిలీజ్ చేయలేదని ప్రభుత్వాని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పెండింగ్ బకాయిలు ఎప్పటి లోగా చెల్లిస్తారో తెలపాలని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు15 లోపు బకాయిలు అన్ని క్లియర్ అవుతాయన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు.ఆగస్టు 15 లోపు బకాయిలు క్లియర్ అయితే ఆరోజే మా పిటిషన్లను వెనక్కి



తీసుకుంటామని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కోర్టుకు తెలిపాయి. మరోవైపు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి, కాలేజ్ యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని వారి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ బకాయిల ద్వారా 2,3,4 ఇయర్ స్టూడెంట్స్ నష్టపోకుండా చూడాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని వారి తరఫు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తదుపరి విచారణను మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.జీవో నంబర్ 9ని సవాల్ చేస్తూ ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు .. రాష్ట్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా.. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దంటే యాజమాన్యాలు ప్రైవేటు కాలేజీలను ఎలా నడుపుతారని నిలదీసింది. అదే సమయంలో రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. బడ్జెట్ సమావేశాలు కూడా అయిపోయాయని.. ఇంకా పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపో వడంతో కాలేజీలను నడపడం కష్టంగా మారిందని.. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి వేతనాలు చెల్లించడం కూడా కాలేజీలకు భారంగా మారిందని హైకోర్టు పేర్కొంది.ఈ క్రమంలోనే ప్రైవేటు కాలేజీలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను ఎప్పటి లోగా చెల్లిస్తారో చెప్పారని హైకోర్టు ఆదేశించింది. ఈ ఏడాది ఆగస్ట్ 15వ తేదీ లోపు అన్ని బకాయిలను క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు వాదనలు వినిపించిన లాయర్ హైకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రైవేటు కాలేజీల తరఫు వాదనలు వినిపిస్తున్న లాయర్.. ఆగస్టు 15వ తేదీ లోపు బకాయిలు మొత్తం క్లియర్ చేస్తే.. ఆరోజే తాము దాఖలు చేసిన పిటిషన్లను వెనక్కి తీసుకుంటామని హైకోర్టుకు విన్నవించారు.ఇక ఈ వ్యవహారంలో దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు తీవ్రంగా నలిగిపోతున్నారని విద్యార్థుల తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ పెండింగ్ బకాయిల ద్వారా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోర్టును కోరారు. ఈ ఏడాది కొత్తగా కాలేజీల్లో చేరే విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని.. విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.

# 6 నెలల్లో ఇళ్లు కట్టిస్తామన్నారు బిల్లులు తీసుకొని పోయినవాళ్లు మళ్లీ రాలేదు

హైదరాబాద్, జూన్ 25: పేదలకు ఆవాసం కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. అయితే నిధులను విడతల వారీగా వెయ్యటంతో కొందరు పేదలు ముందుగా ఇళ్లు కట్టుకో లేకపోయారు. ఓ సంస్థ ప్రతినిధులు అలాంటి లబ్ధిదారులను సంప్రదించారు. మొదట తమ సొంత వ్యయంతో ఇల్లు నిర్మిస్తామని, నిధులు మంజూరు అయ్యాకే డబ్బు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారి మాటలను నమ్మిన కొందరు అమాయకులు పనిని ఆ సంస్థకు అప్పగించారు. అయితే ఇక్కడ సీన్ రివర్స్ అయ్యి ంది. పునాది, లెంటల్ స్థాయి వరకు పూర్తి చేశాక విడుదలైన నిధులను తీసుకుని పరారయ్యారు. ఈ మోసం నార్సింగి, చేగుంట మండలం ఇబ్రహీంపూర్‌లో వెలుగులోకి వచ్చింది.అధికారులు సహకరించారని సమాచారం : ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ పాత పూరి గుడిసెలను తొలగించి, కొత్త నిర్మాణానికి



స్థలాలను సిద్ధం చేసుకున్నారు. ఈ దశలో, సదరు సంస్థ ప్రతినిధులు రంగంలోకి దిగి లబ్ధిదారుల నమ్మకాన్ని చూరగొన్నారు. ఆరు నెలల్లోనే కొత్త ఇళ్లు పూర్తవుతాయన్న హామీతో సంతోషించిన చాలా మంది తమ పాత ఇళ్లను కూల్చివేశారు.అద్దె ఇళ్లలో ఉండాల్సిన పరిస్థితి : ఆరు నెలల్లో గృహప్రవేశం చేయవచ్చన్న హామీతో నార్సింగిలో 19 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ బాధ్యతలను ఆ సంస్థకు అప్పగించారు. పునాది పనులు పూర్తయ్యాయి. బిల్లులు సమర్పించిన తర్వాత నిధులు కూడా విడుదలయ్యాయి. కానీ డబ్బు తీసుకున్న వెంటనే ఆ ప్రతినిధులు జాడ లేకుండా పోయారు. పాత ఇళ్లను కూల్చివేసి కొత్త నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో లబ్ధిదారులు ఇప్పుడు అద్దె ఇళ్లలో నివసించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సొంతంగా నిర్మాణం చేపట్టిన వారు ఇప్పటికే తమ కొత్త ఇళ్లలోకి మారారు.ఆరు నెలలుగా నిరీక్షణ : చేగుంటమండలం ఇబ్రహీంపూర్‌లో గుడిసెల్లో నివసిస్తున్న 14 పేద కుటుంబాలు తమ నివాసాలను కూల్చివేసి, నిర్మాణ బాధ్యతలను ఆ ఏజెన్సీకి అప్పగించాయి. ఆ ఏజెన్సీ పునాదులు, గోడలను లింటెల్ స్థాయి వరకు నిర్మించి ఆ తర్వాత అదృశ్యమైంది. ఈ పరిస్థితి గత ఆరు నెలలుగా కొనసాగుతోంది. ఆ కుటుంబాలు ఉన్నాయి.అధికారులే స్వయంగా : ఆ ఏజెన్సీ ప్రతినిధులను లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ అధికారులే స్వయంగా పరిచయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. చేగుంటలో ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ విషయంపై అధికారులను ప్రశ్నించారు. ఆ ఏజెన్సీ ప్రతినిధులు ఒక్కో లబ్ధిదారుడి నుంచి మంజూరైన రూ.లక్ష వరకు తీసుకుని పరారయ్యారు. “పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయిస్తాం. సదరు ఏజెన్సీ ప్రతినిధులకు ఇప్పటికే కఠిన హెచ్చరికలు జారీ చేశాం. నిర్ణీత ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు చేపడతాం. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు’ అని హౌసింగ్ డీఈఈ యాదగిరి తెలిపారు.

# అంగన్‌వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. అంగన్‌వాడీల రిక్రూట్ మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపింది అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. గురువారం ఆమె తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అంగన్ వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. అంగన్‌వాడీలకు కేసీఆర్ ప్రభుత్వం పీఆర్సీ ఇచ్చిందన్నారు. ప్రతిసంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.కలెక్టర్లు ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయారు. అంగన్‌వాడీ రిక్రూట్ మెంట్ కు ఇచ్చిన కొత్త జీఓను మార్చాలన్నారు. మినీ అంగన్ వాడీలను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అప్ గ్రేడ్ చేశాం. మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క మేము అప్ గ్రేడ్ చేసిన వాటిని మరోసారి మినీ అంగన్ వాడీలను అప్ గ్రేడ్




చేస్తూ తొలి సంతకం పెట్టారని ఎద్దేవా చేశారు.ఇప్పటి వరకు వారికి జీతాలు ఇవ్వడం లేదు. అంగన్ వాడీ వ్యవస్థను అవినీతి మయం చేశారని మండిపడ్డారు. అంగన్ వాడీ టీచర్లకు రూ.13,650 జీతం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పారదర్శకంగా అంగన్ వాడీ నియామకాలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ వారి కార్యకర్తలకు దోచిపెట్టాలని చూస్తున్నదని మండిపడ్డారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు.. మరోసారి హైకోర్టు నోటీసులు




హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

# తెలంగాణ ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు.

హైదరాబాద్ : రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎక్సైజ్ శాఖ లో డిప్యూటీ కమిషనర్లు గా పనిచేస్తున్న అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మరికొందరికి కొత్తగా పోస్టింగులు ఇస్తూ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. మెదక్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న జె హరికిషన్‌ను సైబరాబాద్ డీసీగా, నల్గొండలో డీసీగా పనిచేస్తున్న ఏ శ్రీనివాస్‌రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ డీసీగా బదిలీ చేశారు.రంగారెడ్డి డీసీగా ఉన్న దశరథను టీజీబీసీఎల్ డీసీగా, ఖమ్మంలో డీసీగా ఉన్న జనార్దన్ రెడ్డి ఆదిలాబాద్ డీసీగా బదిలీ చేశారు. టీజీబీసీఎల్ ఆర్ఆర్-1లో ఉన్న దాతురాజు




గౌడ్‌ను వరంగల్ డీసీగా, నిజామాబాద్‌లో ఏసీగా ఉన్న వి.సోమిరెడ్డిని ఖమ్మం డీసీగా, కరీంనగర్ బీసీఎల్‌లో మేనేజర్‌గా ఉన్న రవీకుమార్‌ను కరీంనగర్ డీసీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీ లేబుల్స్‌లో పనిచేస్తున్న పి శ్రీధర్‌ను నిజామాబాద్ డీసీగా, హెడ్‌క్వార్టర్స్‌లో డీసీగా ఉన్న కె రఘురాంను రంగారెడ్డి డీసీగా, హైదరాబాద్ ఏసీగా ఉన్న ఏ అనిల్ కుమార్ రెడ్డిని ఈస్ట్ జాయింట్ డైరెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది.స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లో ఏసీగా ఉన్న పి ప్రణవిని మల్కాజిగిరి డీసీగా, మహబూబ్ నగర్ ఏఅనిల్ కుమార్ రెడ్డిని ఈస్ట్ జాయింట్ డైరెక్టర్‌గా సీ విజయ్ భాస్కర్ రెడ్డి డీసీ అక్కడే పదోన్నతి కల్పించింది. బ్రేవర్సీలో ఏసీగా ఉన్న చంద్రయ్యను మెదక్ డీసీగా, ఈస్ట్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న సీవీ శశిధర్ రెడ్డిని నల్గొండ డీసీగా బదిలీ చేసింది. బదిలీ అయిన అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది

